నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

గురువారం 2 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 2, 2023 | VIKARABAD | పేజీలు : 12 PAGES


జోరుగా సాగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం

బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

# భారీ మెజార్టీనే లక్ష్యంగా..

లోపలి పేజీల్లో..



కొడంగల్ : అప్పాయిపల్లిలో ప్రచారం చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

భారీ మెజార్టే లక్ష్యంగా బీఆర్ఎస్ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. అభ్యర్థులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రభుత్వం చేపట్టిన ప్రగతి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఎప్పటికప్పుడు పార్టీ శ్రేణులతో సమావేశమవుతూ దిశానిర్దేశం చేస్తున్నారు. కాలనీ, అసోసియేషన్ తదితర సంఘాల నేతలతో సమావేశమై మద్దతును కూడగట్టుకుంటున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు ఏ ప్రాంతానికెళ్లినా అన్ని వర్గాల ప్రజలు ఎదురొచ్చి ఘన స్వాగతం పలుకుతున్నారు. బుధవారం కొడంగల్‌లో మంత్రి మహేందర్‌రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గంలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి ప్రచారం నిర్వహించగా.. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఇంటింటికెళ్లి ఓట్లు అభ్యర్థించారు.

-న్యూస్ నెట్‌వర్క్, (నమస్తే తెలంగాణ)



పరిగిలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ప్రచారం..

# రైతు వేదికలు చైతన్య దీపికలు




జిల్లాలో 97 క్లస్టర్లలో రైతు వేదికల నిర్మాణం

రూ.22లక్షల చొప్పున రూ.21.34కోట్ల ఖర్చు

నిత్యం అందుబాటులో ఉంటున్న ఏఈవోలు

ఆధునిక వ్యవసాయ పద్ధతులపై సూచనలు

సత్వరమే సాగు సమస్యలు పరిష్కారం..

ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



సెంటర్ స్ప్రెడ్‌లో..

**సకల వసతులతో** నిర్మించిన రైతు వేదికలు చైతన్య దీపికలై అన్నదాతలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రధానంగా సమావేశాలు, సదస్సుల నిర్వహణకు సౌకర్యవంతంగా మారాయి. అధునాతన వ్యవసాయ పద్ధతులు, పంటల సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ పథకాలు వంటి వాటిపై అధికారులు అవగాహన కార్యక్రమాలు ఇందులోనే నిర్వహిస్తున్నారు. గతంలో మండలానికి ఒకరు, కొన్ని చోట్ల రెండు మండలాలకు ఒక ఏఈవో ఉన్న దృష్ట్యా అధిక గ్రామాలుండడంతో రైతులకు అందుబాటులో ఉండేందుకు వీలుండేది కాదు. సీఎం కేసీఆర్ ప్రతి 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేయడంతోపాటు క్లస్టర్‌కో ఏఈవోను నియమించడంతో రైతులకు మెరుగైన సేవలందుతున్నాయి. జిల్లాలో మొత్తం 97 వ్యవసాయశాఖ క్లస్టర్ల పరిధిలో 97 రైతువేదిక భవనాలను నిర్మించారు. ఒక్కో రైతు వేదిక నిర్మాణానికి ప్రభుత్వం రూ.22 లక్షల చొప్పున రూ.21.34కోట్లను ఖర్చు చేసింది. టేబుళ్లు, కుర్చీలు, మైక్ సిస్టం తోపాటు పలు సామగ్రిని సమకూర్చింది. ఏఈవో, రైతు బంధు సమితి కో-ఆర్డినేటర్ కోసం రెండు గదులు, రైతుల సమావేశం కోసం ఒక మీటింగ్ హాలుతో కూడిన రైతు వేదికలను నిర్మించారు. రైతు వేదికల నిర్వహణ కోసం తొలుత రూ.2వేల చొప్పున అందించిన ప్రభుత్వం.. ఆ తర్వాత రూ.9వేల చొప్పున అందిస్తున్నది. రైతు వేదికల్లో నిర్వహించే సమావేశాల్లో వ్యవసాయశాఖ అధికారులతో పాటు రైతుబంధు సమితి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని రైతుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. సాగు సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం లభిస్తుండడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

-వికారాబాద్, నవంబర్ 1(నమస్తే తెలంగాణ)

# సబ్బండ వర్ణాలు బీఆర్ఎస్ వైపే..

3

గులాబీ పార్టీకి జైకొడుతున్న జనం..

స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్న కుల సంఘాల ప్రతినిధులు

తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి గెలుపునకు సహకరిస్తామన్న బీసీ నేతలు

అన్ని నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటిస్తున్న సంఘాలు



బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డికే తమ మద్దతంటూ నినాదాలు చేస్తున్న బీసీ సంఘం ప్రతినిధులు